క్లుప్తంగా

ఓపికగా చదువు నేర్పడం అభినందనీయం

సూర్యాపేట : దివ్యాంగ విద్యార్థులకు శ్రద్ధతో, ఓపికగా విద్యాబుద్ధులు నేర్పడం అభినంద నీయమని ఎంఈఓ శేషగాని శ్రీనివాస్ గౌడ్ అన్నారు. గురువారం కాసరబాద రోడ్‌లో గల అపూర్వ బధిరుల పాఠశాలలో వివేక ఫౌండే షన్ ఆధ్వర్యంలో రక్షా బంధన్ నిర్వహించారు. కార్యక్రమానికి హాజరై ఫౌండేషన్ ద్వారా అం దజేసిన నోట్ బుక్స్, పెన్నులు, పెన్సిళ్లు, శాలు వాలు అందజేశారు. కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు తీకుళ్ల సాయిరెడ్డి, పాఠశాల వ్యవస్థా పకులు మదనాచారి, పచ్చిపాల శ్రీనివాస్, శేరి నాగి రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అప్రమత్తంగా ఉండాలి

అర్వపల్లి : సైబర్ నేరాల పట్ల ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని నాగారం సీఐ నాగేశ్వరరావు కోరారు. ఎస్పీ నరసింహ ఆదేశాల మేరకు పర్సాయపల్లి గ్రామంలో పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో గురువారం ప్రజలకు పలు అంశా లపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రదర్శనలు ఇచ్చి ప్రజలను చైతన్యపర్చారు. సైబర్ నేరా లు, ఆన్‌లైన్ బెట్టింగ్, గంజాయి, డ్రగ్స్, రోడ్డు ప్రమాదాల నివారణపై అవగాహన కల్పిం చారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ ఈట సైదులు, గ్రామ పోలీస్ అధికారి సతీష్, సిబ్బంది గోపి, శ్రీనివాస్, రవి, కళాబృందం ఇన్‌చార్జ్ యల్ల య్య, కళాకారులు గోపయ్య, చారి, గురులిం గం, నాగార్జున, కృష్ణ పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం

ఆత్మకూర్(ఎస్) : ఉచిత కంటి వైద్యశిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని డాక్టర్ రంగారెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పూర్వవిద్యార్థుల భవనంలో శ్రీశంకర కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థుల సేవా సమితి ట్రస్ట్ సభ్యులు ఎస్‌కే సైదులు, బత్తుల దామోదర్ రెడ్డి, పోరెం డ్ల సత్యం, వీరారెడ్డి, గోపాల్ రెడ్డి, శ్రీను, పర్వ తాలు, సోమిరెడ్డి, సుభాన్ పాల్గొన్నారు.

దరఖాస్తుల పరిశీలనపై అధికారులకు అవగాహన

నూతనకల్ : భూ భారతి రెవెన్యూ సదస్సుల ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిశీలించి సమ స్యలను పరిష్కరించాలని ఆర్డీఓ వేణుమాధవ్ రావు అన్నారు. భూ భారతి రెవెన్యూ సదస్సు లలో వచ్చిన దరఖాస్తుల పరిశీలనపై గురు వారం తహసీల్దార్ కార్యాలయంలో అధికారు లకు నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొని మాట్లాడారు. ప్రతి దరఖాస్తును క్షేత్ర స్థాయిలో పరిశీలించి, సంబంధిత ప్రతులను జత చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ ఎం. శ్రీనివాస రావు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

ఆర్థికసాయం అందజేత

తుంగతుర్తి : మండల కేంద్రంలోని ఎస్సీ కాల నీకి చెందిన తడకమళ్ల వెంకన్న ఇటీవల అనా రోగ్యంతో మృతి చెందారు. మూడు సంవత్స రాల క్రితమే అతడి భార్య రాములమ్మ మృతి చెందింది. దీంతో వారి ఇద్దరు ఆడపిల్లలు అనా థలుగా మారారు. గురువారం వారికి అంబే ద్కర్ యువజన సంఘం సభ్యులు రూ.5400 ఆర్థికసాయం, 50కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం అధ్యక్షుడు కొండగడుపుల ప్రశాంత్, సాయిబాబు, శ్రీనివాస్, అజిత్, మనోజ్, శివాజీ, శరత్, మహేష్ పాల్గొన్నారు.

గంజాయితో పట్టుబడ్డ యువకులు

ఆత్మకూర్ (ఎస్) : ఏనుబాముల గ్రామ స్టేజీ సమీపంలోని గుట్టల వద్దకు గురువారం ఉద యం ఇద్దరు యువకులు గంజాయి తాగేం దుకు రాగా.. పోలీసులు వారిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. డీఎస్పీ ప్రసన్నకు మార్ విలేకరులకు తెలిపిన ప్రకారం.. గురు వారం ఉదయం ఏనుబాముల గ్రామ స్టేజీ సమీపంలోని గుట్టల వద్దకు పోలీసులు పెట్రో లింగ్‌కు వెళ్లగా గట్టికల్లు గ్రామానికి చెందిన ఆటో డ్రైవర్ మడ్డి అయోధ్య, నెమ్మికల్ గ్రామా నికి చెందిన పాతులోత్ రిత్వికరాథోడ్ అనుమా నాస్పదంగా తిరుగుతుండడంతో పోలీసులు వారిని విచారించారు. తాము గంజాయి తాగేం దుకు వచ్చి నట్లు యువకులు ఒప్పుకోవడంతో వారి వద్ద నుంచి 180 గ్రాములు గంజాయి, బైక్, రెండు సెల్‌ఫోన్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు డీఎస్పీ తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో ఎస్‌ఐ బి. శ్రీకాం త్‌గౌడ్, ఏఎస్‌ఐ జానకిరాములు, హెడ్‌కానిస్టేబ ల్ లింగయ్య, రవి, విజయ్ ఉన్నారు.

భూ సమస్యల పరిష్కారం దిశగా..

- క్షేత్రస్థాయిలో భూ భారతి దరఖాస్తుల పరిశీలన
- ఆగస్టు 15 వరకు వందశాతం పూర్తి చేసేలా ప్రణాళిక


సింగారెడ్డిపాలెంలో క్షేత్రస్థాయిలో దరఖాస్తులను పరిశీలిస్తున్న రెవెన్యూ అధికారులు

పెన్‌పహాడ్ : భూ భారతి రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు చురుగ్గా ముందుకు సాగుతున్నారు. పెన్‌పహాడ్ మండలంలోని 16 గ్రామాలలో వచ్చిన మొత్తం 2953 దరఖాస్తులను పరిశీలించి ఆగస్టు 15 నాటికి వందశాతం పరిష్కరించాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. జూన్ 3 నుంచి 20 వరకు జరిగిన రెవెన్యూ సదస్సులలో, మొత్తం దరఖాస్తులలో 1841 సాదాబైనామాకు సంబంధించినవి కాగా, 925 మిస్సింగ్ సర్వే నంబర్లు, 63 పీఓటీ భూము లు, 88 ప్రభుత్వ భూముల కొనుగోలుకు సంబం ధించినవి, మిగతా 36 ఇతర సమస్యలకు సంబం ధించినవి ఉన్నాయి.

క్షేత్రస్థాయిలో పరిశీలన, పరిష్కారం..

సాదాబైనామా దరఖాస్తులను పక్కనపెట్టి, మిగి లిన దరఖాస్తులను ఆర్‌ఐలు రంజిత్‌రెడ్డి, అజాజీల ఆధ్వర్యంలో క్షేత్రస్థాయిలో పరిశీలిస్తున్నారు. మం డల పరిధిలోని పెద్ద గ్రామాలలో నాలుగు నుంచి ఐదు రోజుల పాటు ప్రత్యేకంగా విచారణ చేపడుతు న్నారు. పీఓటీ, లావాణి పట్టాల దరఖాస్తులను పరిశీలించి అర్హులకు వారసత్వ పట్టాలను జారీ చేసేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అయితే, కొత్తగా ప్రభుత్వ భూములను సాగు చేసుకుంటున్న రైతులకు పట్టాలు ఇవ్వడం లేదు.

రైతుల ఆందోళన, అధికారుల వివరణ..

సాదాబైనామా దరఖాస్తులను పరిశీలించకపోవడం తో రైతులు కొంత ఆందోళన చెందుతున్నారు. ప్రస్తుతం వివాదాలు లేని దరఖాస్తులను మాత్రమే పరిష్కరిస్తున్నట్లు అధికారులు తెలిపారు. కోర్టు కేసుల్లో ఉన్నవి, ఇతర భూ వివాదాలు ఉన్న దర ఖాస్తులను ప్రస్తుతం పక్కనపెట్టినట్లు వెల్లడిం చారు. ప్రభుత్వం నుంచి తదుపరి ఆదేశాలు అం దిన తర్వాత వాటిని కూడా పరిష్కరించే అవకాశం ఉందని అధికారులు సూచించారు.

క్షేత్రస్థాయిలో విచారణ



రెవెన్యూ సదస్సుల్లో వచ్చిన దరఖాస్తులపై ఆర్ ఐలు క్షేత్రస్థాయిలో విచార ణ జరుపుతున్నారు. సాధా రణ భూ సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నారు. సాదాబై నామా దరఖాస్తుల విషయంలో ప్రభుత్వం నుంచి ఇంకా ఆదేశాలు రాలేదు, అందుకే వాటిని పరిశీలించడం లేదు. నిర్దేశిత సమ యంలోగా దరఖాస్తులను పరిశీలించి, సమ స్యలను పరిష్కరించడానికి అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం.

– లాలు, తహసీల్దార్

సంతోషిమాత జన్మదిన వేడుకలు


ప్రత్యేక అలంకరణలో అమ్మవారు

సూర్యాపేట : పట్టణంలోని శ్రీ సంతోషి మాత ఆల యంలో అమ్మవారి జన్మదిన వేడుకలు గురువారం కలశ స్థాపనతో ఘనంగా ప్రారంభమయ్యాయి. ప్రత్యేకంగా ఏర్పాటుచేసిన పూజా మండపంపై గణపతి పూజ, పుణ్యాహవాచనం, మండపారాధన, కంకణ ధారణ, దీక్ష వస్త్రధారణ నిర్వహించారు. రుద్రహోమం, లలిత హోమం జరిపారు. ఈ సంద ర్భంగా ఆలయ ప్రధాన అర్చకుడు ఇరువంటి శివ రామకృష్ణ శర్మ మాట్లాడారు. నేడు శ్రావణ శుక్ర వారం పురస్కరించుకొని ప్రత్యేకంగా వరలక్ష్మీవ్రతం తో పాటు ఉద్యాపన ఒడిబియ్యం, గోపూజ, పవళిం పు సేవ, లలిత రుద్ర హోమం కార్యక్రమాలను నిర్వ హించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీసం తోషి మాత ఆలయ అధ్యక్ష, కార్యదర్శులు నూక వెంకటేశం గుప్త, బ్రాహ్మండ్లపల్లి మురళీధర్, కోశా ధికారి పాలవరపు రామమూర్తి, ఉప కోశాధికారి కొత్త మల్లికార్జున్, ఉపాధ్యక్షుడు బెలిదే అశోక్, అశోక లక్ష్మి, దేవాలయ సహాయ అర్చకులు బట్టారం వం శీకృష్ణ శర్మ, అశోక్ మిశ్రా, దేవాలయం మేనేజర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

అవయవదానంతో మానవ జన్మకు సార్థకత


అవగాహన ర్యాలీని ప్రారంభిస్తున్న స్పందన సేవా సంస్థ సభ్యులు

సూర్యాపేట : అవయవదానంతో మానవ జన్మకు సార్థకత లభిస్తుందని స్పందన సేవా సంస్థ సభ్యులు అన్నారు. గురువారం జాతీయ అవయవ దాన పక్షో త్సవాలలో భాగంగా కలెక్టరేట్ సమీపంలో అవ గాహన ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీని ఆరోగ్య శాఖ విశ్రాంత అధికారి శ్రీరాములు జెండా ఊపి ప్రారంభించారు. కార్యక్రమంలో స్పందన అవయవ దాన సంస్థ అధ్యక్ష, కార్యదర్శులు గుండా రమేష్, మిట్టకోల కోటయ్య, సంస్థ కోశాధికారి హెచ్ పిచ్చి రెడ్డి, న్యాయవాదులు డి.నారాయణ, కె.లింగయ్య, మిలిటరీ ప్రతినిధి లక్ష్మీనాయక్, శ్రీనివాస్ రెడ్డి, డి.మల్లయ్య, ఎస్.రమేష్, తదితరులు పాల్గొన్నారు.

పరిశ్రమల్లో తనిఖీలు నిర్వహించాలి

- కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్

భానుపురి : రసాయన, ఔషధ పరిశ్రమల్లో ప్రమా దాలు సంభవించకుండా తనిఖీలు నిర్వహించి నివే దికలు సమర్పించాలని కలెక్టర్ తేజస్ నంద్‌లాల్ పవార్ ఆదేశించారు. ఫ్యాక్టరీలు, రసాయన పరిశ్ర మల్లో భద్రతపై గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాం బర్‌లో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావే శంలో ఆయన మాట్లాడారు. ఇటీవల పాశమైలారం లో ప్రమాద ఘటన నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదే శాల మేరకు జిల్లా స్థాయి కమిటీని ఏర్పాటు చేసి నట్లు తెలిపారు. ఈ కమిటీ రసాయనిక పరిశ్రమలు, ఔషధ యూనిట్లను తనిఖీ చేసి ఆగస్టు 14లోగా నిర్దే శించిన ప్రొఫార్మాలో నివేదిక సమర్పించాలని తెలి పారు. నివేదిక అందిన తర్వాత తిరిగి సమీక్షిస్తానని తెలిపారు. పరిశ్రమలు, రసాయనిక, ఔషధ యూని ట్లలో ప్రమాదాలు చోటు చేసుకోకుండా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందన్నారు. కార్యక్రమం లో డిప్యూటీ చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీస్ శ్రీదేవి, జిల్లా పరిశ్రమల మేనేజర్ టి.సీతారాం, జిల్లా అగ్ని మాపక శాఖ అధికారి, కాలుష్య నియంత్రణ మం డలి, కార్మిక శాఖ అధికారులు పాల్గొన్నారు.

ఓటరు మ్యాపింగ్ పరిశీలన

నూతనకల్ : ఓటరు మ్యాపింగ్ ద్వారా ఓటరు జాబి తాను క్రమబద్ధీకరించాలని డీఎల్‌పీఓ నారాయణ రెడ్డి అన్నారు. గురువారం మండల పరిషత్ కార్యా లయంలో ఓటరు మ్యాపింగ్‌పై జరుగుతున్న ఆన్ లైన్ పనులను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ సునీత, తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదం.. మహిళ మృతి

మద్దిరాల: రోడ్డు దాటుతుండగా కారు ఢీకొని మహిళ మృతిచెందింది. ఈ ఘటన మద్దిరాల మం డలం పోలుమల్ల వద్ద 365వ నంబర్ జాతీయ రహ దారిపై గురువారం జరిగింది. ఎస్‌ఐ వీరన్న తెలిపిన వివరాల ప్రకారం.. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం హరిపిరాల గ్రామానికి వల్లపు సోమనర్సమ్మ(70) గురువారం తన తల్లిగారి ఊరైన మద్దిరాల మండలం పోలుమల్ల గ్రామానికి వస్తోంది. పోలుమల్ల వద్ద 365వ నం బర్ జాతీయ రహదారి దాటుతుండగా.. మహ బూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం కుమ్మ రికుంట్ల గ్రామానికి చెందిన కేతం రాజు కారులో అతివేగంగా వసస్తూ సోమనర్సమ్మను ఢీకొట్టడం తో ఆమె అక్కడికక్కడే మృతిచెందింది. మృతురాలి మనవడు వల్లపు మహేష్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ తెలిపారు.

కళాశాలల్లో ఫీజుల పేరుతో వేధించడం సరికాదు


మాట్లాడుతున్న ధనియాకుల శ్రీకాంత్‌వర్మ

సూర్యాపేటటౌన్ : సర్టిఫికెట్లు ఇవ్వాలంటే ఫీజులు కట్టాలని విద్యార్థులను ఎస్‌వీ డిగ్రీ కళాశాల యాజ మాన్యం వేధింపులకు గురి చేయడం సరికాదని, డిగ్రీ పూర్తయిన విద్యార్థులకు ఎలాంటి ఫీజులు లేకుండా సర్టిఫికెట్లు ఇవ్వాలని ఎస్‌ఎఫ్‌ఐ రాష్ట్ర ఉపా ధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురు వారం జిల్లా కేంద్రంలోని ఎస్‌వీ డిగ్రీ కళాశాలలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. కళాశాలలో జాయిన్ అయ్యేటప్పుడు ఎలాంటి రుసు ములు చెల్లించేది లేదని, ప్రభుత్వం ఇచ్చే రీయిం బర్స్‌మెంట్‌లో విద్యను అందిస్తామని మాయమా టలు చెప్పి చివరకు ఇబ్బందులకు గురిచేయడం తగదన్నారు. మూడేళ్లకు రూ.54వేలు చెల్లిస్తేనే సర్టిఫికెట్‌లు ఇస్తామని విద్యార్థులపై యాజమాన్యం ఒత్తిడి తెస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ జిల్లా కార్యదర్శి అక్కినపల్లి వినయ్, కొడాలి నాగరాజు, తీగుళ్ల శ్రవణ్, సంపంగి గణేష్, లింగంపల్లి సంధ్య, మిర్యాల దివ్య, బొడ్డు శ్రావ్య, వగ్గు సంధ్య తదితరులు పాల్గొన్నారు.

మోదీ, ట్రంప్‌ల దిష్టిబొమ్మలు దహనం


ఆత్మకూర్ (ఎస్) : మండల కేంద్రంలో ట్రంప్, మోదీ దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు


అర్వపల్లిలో..

ఆత్మకూర్(ఎస్) : విదేశీ బహుళ జాతి కంపెనీలు దేశం విడిచి వెళ్లే వరకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో పోరాటాలు నిర్వహించాలని ఐఎఫ్ టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి గంట నాగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కొనుకుంట్ల సైదులు అన్నారు. మోదీ, ట్రంప్‌ల విధానాలను వ్యతిరేకిస్తూ గురు వారం ఆత్మకూరు మండల కేంద్రంలోని తుమ్మల పెన్‌పహాడ్ ఎక్స్ రోడ్ వద్ద వారి దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టీయూ జిల్లా నాయకులు సామ నర్సిరెడ్డి, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు దాసరి శ్రీనివాస్, ఎస్‌కే మైబెల్లి, సంజీవరెడ్డి, పీవైఎల్ జిల్లా అధ్యక్షుడు నల్లగొండ నాగయ్య, పీడీఎస్‌యూ డివిజన్ అధ్యక్షుడు పిడమర్తి భరత్, పీఓడబ్ల్యూ జిల్లా ప్రధాన కార్యదర్శి కంచర్ల నర్సక్క, ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు డేగల వెంక టకృష్ణ, సైదులు, భయ్యా గున్నారి పాల్గొన్నారు.

సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో

అర్వపల్లి : ఎగుమతి వస్తువులపై 25 శాతం సుంకం విధించి, 50 శాతం పెంచుతామని అమెరికా హెచ్చ రించడాన్ని నిరసిస్తూ, మద్దతు ధర చట్టాన్ని అమలు చేయాలని కోరుతూ అర్వపల్లిలో గురువారం ప్రధా ని మోదీ, అమెరికా అధ్యక్షుడు ట్రంప్‌ల దిష్టి బొమ్మ లను సీపీఐ(ఎంఎల్) న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో దహనం చేశారు. కార్యక్రమంలో పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పోలెబోయిన కిరణ్, ఈదురు వీరపా పయ్య, పోలెబోయిన లింగయ్య, బయ్యన్న, నాగ రాజు, సురేష్, లింగయ్య పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ చేనేత దినోత్సవం


జాతీయ చేనేత దినోత్సవంలో పాల్గొన్న నాయకులు

తిరుమలగిరి : జాతీయ చేనేత దినోత్సవాన్ని స్థానిక తెలంగాణ చౌరస్తాలో గురువారం ఘనంగా నిర్వ హించారు. ఈ సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం జిల్లా కార్యదర్శి వంగరి బ్రహ్మం మాట్లాడారు. కేం ద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేనేత రంగాన్ని కాపాడాలని, పథకాలు రూపొందించి, అమలు చేయాలని కోరా రు. చేనేత వృత్తిపై ఆధారపడిన వారందరికీ చేనేత సహకార సంఘంలో సభ్యత్వం ఇవ్వాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మద్దూరి శంకరయ్య, రా మ్మూర్తి, కృష్ణమూర్తి, సోమయ్య, సత్యనారాయణ, ఉపేందర్, యాదగిరి, ఉప్పలయ్య, కిషన్, ధనలక్ష్మి, యాదమ్మ, కళ్యాణి, సరిత తదితరులు పాల్గొన్నారు.

గ్రామాల్లో వైభవంగా బోనాల పండుగ


పెన్‌పహాడ్ : బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్తున్న మహిళలు


నాగారం : బోనాలతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు

సూర్యాపేట అర్బన్ : సూర్యాపేట మున్సిపల్ పరిధిలోని పిల్లలమర్రిలో ముత్యాలమ్మ బోనాల పం డుగను గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బోనాలతో ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మకు నైవేద్యం సమర్పించి మొక్కులు చెల్లించుకున్నారు. ముందుగా గ్రామదేవతలు, బొడ్రాయి వద్ద ప్రత్యేక పూజలు చేశారు.

అర్వపల్లి : కుంచమర్తి, తిమ్మాపురం తదితర గ్రామా ల్లో బోనాల పండుగను గురువారం ఘనంగా జరు పుకున్నారు. ఈ సందర్భంగా మహిళలు బోనాలు ఎత్తుకొని ఊరేగింపుగా వెళ్లి ముత్యాలమ్మతోపాటు గ్రామ దేవతలకు నైవేద్యం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ కార్యక్రమంలో కుంచమర్తి మాజీ సర్పంచ్ ఉగ్గం ఉపేంద్రలింగరాజు పాల్గొన్నారు.

నాగారం : శ్రావణ మాసాన్ని పురస్కరించుకొని మండలంలోని నాగారం, నాగారంబంగ్లా, వర్ధమా నుకోట, ఈటూరు, పసునూర్, పస్తాల, మామిడిప ల్లి, నర్సింహులగూడెం తదితర గ్రామాల్లో బోనాల పండుగను ప్రజలు గురువారం ఘనంగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా ముత్యాలమ్మ అమ్మవారికి బోనాలను నైవేద్యంగా సమర్పించారు. ఈ కార్యక్ర మంలో ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.


సూర్యాపేట అర్బన్ : బోనాలతో ముత్యాలమ్మ గుడి చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న మహిళలు


అర్వపల్లి : తిమ్మాపురం ఎస్సీకాలనీలో..

ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలి

ప్రతి ఒక్కరూ భక్తిభావం పెంపొందించుకోవాలని ఎస్‌ఐ ఎం.ఐలయ్య అన్నారు. గురువారం నాగారం మండల పరిధిలోని నర్సింహులగూడెంలో నిర్వ హించిన బోనాల వేడుకలో ఆయన పాల్గొన్నారు. అనంతరం గ్రామంలో నూతనంగా నిర్మించిన ముత్యాలమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయులు, ఎల్ల య్య, ప్రభాకర్, నర్సయ్య, వెంకన్న, మల్లేష్, మహి ళలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

పెన్‌పహాడ్ : మండల కేంద్రంలో బోనాల పండుగను గ్రామస్తులు గురువారం ఘనంగా నిర్వహించారు. ముత్యాలమ్మ ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేసి బోనం సమర్పించి మొక్కులు తీర్చుకున్నారు.


నాగారం : పాటిమీదిగూడెంలో బోనాలతో ర్యాలీగా వెళ్తున్న మహిళలు


అర్వపల్లి : కుంచమర్తిలో బోనాల ఊరేగింపు..

అందరినీ అక్షరాస్యులుగా మార్చడానికే 'ఉల్లాస్'


పోస్టర్ ఆవిష్కరిస్తున్న అధికారులు

సూర్యాపేటటౌన్ : నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చడం కోసమే ఉల్లాస్ – జాతీయ నూతన అక్ష రాస్యత కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు కోర్సు కో ఆర్డినేటర్ వై.రాంబాబు తెలిపారు. గురువారం జిల్లా కేంద్రంలోని నంబర్-2 ఉన్నత పాఠశాలలో ఉల్లాస్ –జాతీయ నూతన అక్షరాస్యత కార్యక్రమం పై జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమాన్ని మండల స్థాయి ఆర్పీలకు నిర్వహించారు. ఈ సందర్భంగా ఓపెన్ స్కూల్ పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ జిల్లాలో గుర్తించిన 32 వేల మంది నిరక్షరాస్యులను అక్షరాస్యులుగా మార్చాల న్నదే ఈ కార్యక్రమం ఉద్దేశమన్నారు. గ్రామీణ స్థాయి వలంటీర్లకు మంచి శిక్షణ ఇవ్వగలిగితే అభ్యా సకులు ఉత్తేజంగా నేర్చుకుంటారని తెలిపారు. కార్య క్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయు రాలు ఎం. ఉదయశ్రీ, ఎ. శీనయ్య, ఓపెన్ స్కూల్ రాష్ట్ర కోఆర్డినేటర్ మాధవి, జిల్లా రిసోర్స్ పర్సన్ అంకతి వెంకన్న, దామల్ల కోటేశ్వరరావు, చెవుగాని వెంకయ్య, కట్ట కృష్ణయ్య పాల్గొన్నారు.

పాఠశాలల్లో రాఖీ, బోనాల వేడుకలు


ఆత్మకూర్ (ఎస్) : మోడల్ స్కూల్‌లో విద్యార్థులకు రాఖీ కడుతున్న విద్యార్థినులు


అర్వపల్లి : కాసర్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలో బోనాల వేడుకలు..


అర్వపల్లి : రాఖీ వేడుకలు..

అర్వపల్లి: కాసర్లపహాడ్ ప్రాథమిక పాఠశాలలో గురు వారం ముందస్తుగా రాఖీ పౌర్ణమి, బోనాల వేడుక లను జరిపారు. ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యా ర్థులు కలిసి వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్ర మంలో హెచ్‌ఎం ఇరుకుళ్ల వెంకటేశ్వర్లు, ఉపాధ్యా యులు దబ్బేటి యాదగిరి, భూపతి శ్రీనివాస్‌గౌడ్, కోన పుష్పలత తదితరులు పాల్గొన్నారు.

ఆత్మకూర్(ఎస్) : మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో గురువారం రక్షాబంధన్ వేడుకలను ఘ నంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థినులు విద్యార్థులకు రాఖీ కట్టారు. ఈ కార్య క్రమంలో ప్రిన్సిపాల్ శ్రీనివాస్, ఉపాధ్యాయులు భూతం యాకమల్లు, రమేష్, శ్రీను, సుధాకర్, కరు ణాకర్, తిరుమలేష్, కృష్ణయ్య, బాబు, రంగారెడ్డి, సంతోష్, రుక్మిణి, స్వప్న తదితరులు పాల్గొన్నారు.

తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవి

నాగారం : తల్లిపాలు బిడ్డకు శ్రేష్టమైనవని పల్లె దవా ఖాన డాక్టర్ మానసరెడ్డి అన్నారు. గురువారం వర్ధ మానుకోట గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన తల్లిపాల వారోత్సవాల కార్యక్రమం లో మాట్లాడారు. కార్యక్రమంలో పంచాయతీ కార్య దర్శి అంబేద్కర్, హెల్త్ ఎడ్యుకేటర్ విమలారెడ్డి, ఏఎన్‌ఎం ఎల్లమ్మ, అంగన్‌వాడీ టీచర్లు లక్ష్మి, రూపమ్మ, సంతోష్, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

కేంద్రం జాప్యం తగదు

తిరుమలగిరి : కేంద్ర ప్రభుత్వం ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను పెంచేందుకు చూపిన ఉత్సాహం బీసీ రిజర్వేషన్లను పెంచేందుకు ఎందుకు చూపడం లేద ని బీసీ హక్కుల సాధన సమితి రాష్ట్ర ప్రధాన కార్య దర్శి ధనుంజయ నాయుడు ప్రశ్నించారు. తొండ గ్రామంలో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న ప్పుడు ప్రతిపక్షంలో ఉన్న బీజేపీ కుల గణన చేయా లని డిమాండ్ చేసిందని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన కుల గణన బిల్లు విషయంలో కేంద్రం నాలుగు నెలలుగా ఎందుకు జాప్యం చేస్తుందని అన్నారు. ఈ సమావేశంలో సీపీఐ నియోజకవర్గ ఇన్‌చార్జ్ ఎల్లంల యాదగిరి, బండారి కిరణ్, ఏఐ చిలుక రాజు, శ్రీను, ఎండీ.ఎక్బాల్ పాల్గొన్నారు.

విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి


పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని పరిశీలిస్తున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

పెన్‌పహాడ్ : విద్యార్థులకు నాణ్యమైన భోజనం అం దించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలోని అంగన్‌వాడీ సెంటర్, అనంతారం గ్రామంలోని జెడ్పీ ఉన్నత పాఠశాల, సింగారెడ్డిపాలెం ప్రాథమిక పాఠశాలలను సందర్శించారు. ఈ సందర్భంగా పాఠశాలల్లోని మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం సూ చించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని అన్నారు. భోజనంలో నాణ్యత లోపించినట్లయితే చర్యలు తప్పవని హెచ్చ రించారు. అనంతరం పాఠశాలలో మొక్కలు నాటారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, డీఈఓ అశోక్, డీఎంహెచ్‌ఓ చం ద్రశేఖర్, సీడీపీఓ జోతిర్మయి, డీడబ్ల్యూఓ దయానం దరాణి, డిప్యూటీ డీఎంహెచ్‌ఓ చంద్రశేఖర్, కమిషన్ సభ్యులు భారతి, జ్యోతి, శారద, ఎంఈఓ నకిరేకం టి రవి, మండల వైద్యాధికారి రాజేష్, జిల్లా సివిల్ సప్లయ్ అధికారి మోహన్‌బాబు, ప్రధానోపాధ్యా యులు మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్విజ్ పోటీలతో విజ్ఞానం

తుంగతుర్తి : విద్యార్థులకు క్విజ్ పోటీలతో విజ్ఞానం పెరుగుతుందని హెచ్‌ఎం చిత్తలూరి వెంకట్రామన ర్సమ్మ అన్నారు. గురువారం వెంపటి ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి మాట్లాడారు. ఈ పోటీలో సాధారణ విజ్ఞానం, పాఠాలకు సంబంధించిన అంశాలపై ప్రశ్నలు అడి గినట్లు తెలిపారు. పోటీలలో గెలిచిన విద్యార్థులకు బహుమతులు అందజేసినట్లు పేర్కొన్నారు. కార్య క్రమంలో ఉపాధ్యాయబృందం మల్లెపాక రవీంద ర్, గట్టు మాధవి, బందారు భవాని, జీడి అనిల్ కు మార్, మాలోత్ కృష్ణ, గుండ్ల ఆంజనేయులు, శిలో జు రమాదేవి, అబ్బగాని మంజుల పాల్గొన్నారు.